అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 06 ఏప్రిల్ 2023 పేజీలు : 04

# యువగళం పాదయాత్ర.. వైసీపీ పాలనకు అంతిమ యాత్ర..

-నా 400 రోజుల పాదయాత్ర పూర్తయ్యేసరికి ఫ్యాన్ మాడిపోవడం ఖాయం
-మద్యం, ఇసుక వ్యాపారాలతో జగన్ నెలకు 200 కోట్లు సంపాదిస్తున్నాడు
-సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రానికి పరిచయం చేసిందే టీడీపీ ప్రభుత్వం
-టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఏడాది ఉగ్యోగాల భర్తీ నోటిఫికేషన్
-బీసీ, ఎస్సీ, మైనార్టీలపై వైసీపీ పాలనలో దాడులు, కేసులు అధికమయ్యాయి
-కూడేరు యువగళం బహిరంగ సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్


కూడేరు బహిరంగ సభలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్


బహిరంగ సభకు హాజరైన జనాన్ని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో కలిసి సెల్ఫీ తీసుకొంటున్న యువనేత నారా లోకేష్

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

యువగళం పాదయాత్ర ఈ దుర్మార్గపు వైసీపీ పాలనకు అంతిమ యాత్రని భవిశత్తు మనదేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర 61వ రోజు బుధవారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలంలో వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణుల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా సాయంత్రం కూడేరు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడారు. తాను చేపట్టిన యువగళం పాదయాత్రం 30 రోజులు పూర్తి అయ్యేసరికి జగన్‌కు జ్వరం వచ్చిందని, 61 రోజులు పూర్తి అయ్యేసరికి కాలినొప్పి వచ్చిందని ఇక 400 రోజులు అయ్యేసరికి ఫ్యాన్ మాడి మసైపోతోవడం ఖాయమన్నారు. సడన్‌గా జగన్‌కు కాలినొప్పి రావడానికి రెండు కారణాలున్నాయని మోక్క ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత సలహాదారుడు సజ్జలని ఇంటికి పిలిచి గట్టిగా తన్నాడం ఒక కారణమైతే పార్టీ ఓటమిని కొంత మంది వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హైదరాబాద్‌లోని ఒక ఫార్మ్ హౌస్‌లో సెలబ్రేట్ చేసుకోగా అది తెలుసుకొని హాల్‌లోవున్న టేబుల్‌ని తన్నేతే కాలు నొప్పి వచ్చిందంటని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సైకో జగన్ పాలన పనైపోయిందని వచ్చేది మన సైకిల్ పాలనేనని అన్నారు. రాష్ట్రంలో గత 2019 ఎన్నికల్లో మీరు టీడీపీ ప్రభుత్వం రావాలనే కోరుకున్నారని కాని బ్యాడ్ లక్ తన్నే దున్నపోతు ప్రభుత్వం వచ్చిందని అయితే ఉరవకొండ నియోజకవర్గ ప్రజలు మాత్రం జగన్ ట్రాప్‌లో పడకుండా పయ్యావుల కేశవ్‌ను గెలిపించారని మీకు రుణపడి ఉంటానన్నారు. నేను టెర్రరిస్టుని కాదు వారియర్‌నని ముందే చెప్పానని అయినా జగన్ వినలేదని నన్ను అడ్డుకున్నాడని కేసులు పెట్టాడని ఇప్పుడు ప్రజలు జగన్‌కి టెర్రర్ అంటే ఏమిటో చూపిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు సంపూర్ణ మద్యనిషేదం అని చెప్పిన జగన్ ఏకంగా మద్యం దుకాణాలు తెరిచి ప్రసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ లాంటి చెత్త లిక్కర్ తయారుచేసి కోట్లు గడిస్తున్నారని లిక్కర్ వ్యాపారంలో నెలకు 100 కోట్లు, ఇసుక వ్యాపారంలో మరో 100 కోట్లు సంపాదిస్తున్నాడన్నారని లోకేష్ ఆరోపించారు. స్కామ్‌లకు అలవాటుపడిన జగన్ అని ఆయన ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు 8 సార్లు, ఆర్టీసీ చార్జీలు 3 సార్లు పెరిగాయని చెత్త పన్ను బాదుడే బాదుడని, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాలు ధరలు విపరీతంగా పెరిగాయని త్వరలో వాలంటీర్ వాసు మీ ఇంటికి వచ్చి మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడని స్కాం మోహన్ వాలంటీర్ వాసును పంపి గోబెల్స్ ప్రచారం మోదలు పెట్టమన్నారని ఎద్దేవా విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది ఉద్యోగాల భర్తీకు నోటిఫికేషన్ ఇస్తామని జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరులో మూసివేసిన స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. వ్యవసాయ మోటార్లకు ఎవరైనా మీటర్లు పెట్టడానికి వస్తే వాటిని పగులగొట్టాలని టీడీపీ వెంట ఉంటుందని రైతులకు పిలుపునిచ్చారు. జగన్ 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టించారని తాము అధికారంలోకివచ్చాక బీసీల రక్షణకై ప్రత్యేక చట్టం తెస్తామన్నారు. దామాషా ప్రకారం ఉప కులాలకు నిధులు కేటాయిస్తామన్నారు. దళితులపై దమనకాండ

మిగతా 2లో...


ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చేయిఎత్తి గెలిపించాలని కోరుతున్న నారా లోకేష్




## అసమర్థ లోకేష్ ప్రజా క్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్దమా..?

- మీ ముద్దుల మామయ్యతో రాజీనామా చేయించి అర్బన్ వైండనింగ్ ప్రాజెక్టు తెచ్చిటన్లు నిరూపిస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా.. చేస్తా
- జనంలో ఉన్నాం కాబట్టే ఐదు సార్లు ఎన్నికయ్యా.. లోకేష్ తీరుపై అర్బన్ ఎమ్మెల్యే అనంత ధ్వజం


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో బళ్లారి సర్కిల్ నుంచి పంగల్ రోడ్డు వరకు జరుగుతున్న అర్బన్ వైండనింగ్ ప్రాజెక్టు టిడిపి హయాంలో తీసుకొచ్చినట్లు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నారా లోకేష్‌కు సవాల్ విసిరారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చేసిన విమర్శలపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారా లోకేష్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడిన మాటలపై స్పందించాల్సిన అవసరం లేనప్పటికీ ప్రజలకు వాస్తవాలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. నారాలోకేష్ దద్దమ్మ.. అజ్ఞాని అని గుర్తించి మంగళగిరి ప్రజలు ఓడించారని చెబుతుంటే జిల్లాలోని నిన్న నారా లోకేష్ వ్యాఖ్యలు చూస్తే అది నిజమేనని అర్థమైందన్నారు. ఎవరో ఏదో చెబితే వాస్తవాలు కూడా తెలుసుకోకుండా మాట్లాడే అజ్ఞానిగా నారా లోకేష్ ఉన్నారని పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ వైండనింగ్ ప్రాజెక్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో కేంద్ర మంత్రి నితిన్ గట్కారి సహకారంతో తనకున్న పరిచయాలతో ప్రాజెక్టు వచ్చిందన్నారు. ఇది ఏమి తెలియని నారా లోకేస్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి చెప్పిన మాటలు విని టిడిపి హాయంలో వచ్చిందని చెప్పడం మూర్ఖత్వం అన్నారు. అదే విధంగా తనపై ప్రజలకు అందుబాటులో ఉండని, ప్రజా సమస్యలు పరిష్కరించనని నారా లోకేష్ వ్యాఖ్యలు చేశారని, తాను నిత్యం ప్రజల వద్ద ఉంటా కాబట్టే నాలుగు సార్లు ఎంపిగా, ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర తనకుందని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎంపి ఎన్నికలు జరిగితే పరిటాల రవి హయాంలోనూ తాను ఎంపిగా గెలుపొందానని, తన చరిత్ర ఏదో.. తన కుటుంబ చరిత్ర ఏదో మీ నాన్న చంద్రబాబునాయుడుని అడిగితే తెలుస్తుందని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చలవ వల్లే అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు వచ్చాయని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో 40 టీఎంసీలను 5 టీఎంసీలకు హంద్రీనీవాను మార్చారని, మూడు సార్లు శంఖుస్థాపన చేయడం మినహా చేసింది ఏమీ లేదన్నారు. అయినప్పటికీ లోకేష్ పక్కన ఉన్న దద్దమ్మలు ఏనాడూ చంద్రబాబును అడిగిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. రాజకీయాల్లో కమిట్‌మెంట్ ఉంది కాబట్టే తమ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. అదే విధంగా అనంతపురం నగరంలో అభివృద్ది పనుల్లో తాను కమీషన్ తీసుకుంటున్నట్లు నారా లోకేష్ వ్యాఖ్యలు చేశారని, నగరంలో అభివృద్ది పనులు చేస్తున్నది మీ బంధువులేనని, బార్లు నడుపుతున్నది మీ వారే నని వారిని అడిగితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. తాము నిత్యం ప్రజల్లో ఉంటున్నామని సీఎం జగన్‌కు కూడా ప్రజల్లో ఆధరణ పెరిగిందని, ఎన్నికల్లో గెలుస్తామన్న ఉబలాటం మీకుంటే మీ ముద్దుల మామయ్యతోపాటు మీ పార్టీ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించండి ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. రాజకీయ అజ్ఞాని, దద్దమ్మ నారా లోకేష్ కేవలం ఉనికిని చాటుకునేందుకే పాదయాత్రలో ప్రజా ప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడని, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న పిజెఆర్

- ఊరు మారుతుంది. .కానీ ప్రజల ఆప్యాయత మారలేదు - అడుగడుగునా యువనేతకు జన నీరాజనం
- రోడ్ల వెంట బారులు తీరిన యువతి యువకులు

**అనంతపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త బ్యూరో**

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బుధవారం గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పాల్గొన్నారు. నారా లోకేష్ అనంతపురం నుంచి బయల్దేరి సిండికేట్‌నగర్ సమీపంలో కొనసాగుతున్న యువఘలం పాదయాత్రలో పెరుమాళ్ల జీవానందరెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. నారా లోకేష్ జీవా అన్న బాగున్నావా అని ఆప్యాయంగా పలకరించారు. జీవానందరెడ్డి, యువగళం పాదయాత్రలో నారా లోకేస్‌తోపాటు అడుగులో అడుగులు వేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అరాచక పాలనపై పోరు సాగించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేస్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జనం పోటెత్తుతున్నారన్నారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలతో స్వాగతం పలకడంతో జనసంద్రంగా మారిందన్నారు. భారీ గజమాలతో స్వాగతం పలుకుతూ దారి పొడవునా విచిత్ర వేషధారణ డప్పు శబ్దాల బాణాసంచ మోతలతో పాదయాత్ర పోరెత్తిందన్నారు. ప్రజలు భారీగా రోడ్లపైకి తరలి వచ్చి అడుగడుగునా వివిధ వర్గాల ప్రజలు యువనేతకు కలిసి వారి సమస్యలు విన్నవించుకున్నారు. నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా పెద్ద ఎత్తున యువతి యువకులు మహిళలు పాదయాత్రలో అడుగులు వేస్తున్నారన్నారు. 2024లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో అరాచక పాలన నడుస్తోందని తెలుగుదేశ ంపార్టీకే ప్రజలు మద్దతు తెలుపుతున్నారన్నారు. ఉదాహరణకు ఎమ్మెల్సీ ఎలక్షన్ లేనన్నారు. వైసీపీ పాలనపై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ది చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని పార్టీ అధికారంలోకి రాగానే కచ్చితంగా నెరవేరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్రలో రామాంజి, జాన్,రాజేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నారాలోకేష్‌తోపాటు పాదయాత్రలో నడుస్తున్న పిజెఆర్

## ఆచరణే మంత్రం...అభివృద్ధే లక్ష్యం..!

- రాయలచెరువులో రూ.3.15 కోట్లతో అభివృద్ధి పనులు - ఎమ్మెల్యే చొరవతో సత్ఫలితాలు సాకారం..!


నిర్మించిన శ్మశానవాటిక ప్రహరీగోడ


నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం

**తాడిపత్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

తనను నమ్ముకున్న ప్రజలకు మంచి చేయాలనే సత్సంకల్పం ఉండాలే కాని అభివృద్ధిని అడ్డుకునే ఆటంకాలు దాటడం అంత కష్టమేమీ కాదని నిరూపించారు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. యాడికి మండలం రాయలచెరువులో దాదాపు నాలుగు దశాబ్ధాలుగా తమకు వ్యతిరేకమైన ఓ బలమైన సామాజిక వర్గాన్ని సాకుగా చూపి అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు చెప్పుకోదగ్గ ప్రజా ప్రయోజన కార్యక్రమాలేవీ చేపట్టలేదనేది స్థానికుల వాదన. తమ గ్రామంలో ఆ సామాజిక వర్గమే కాదు మరెన్నో ఇతర సామాజిక వర్గాలున్నాయని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులపై గాని, సాగునీటి వనరుల వినియోగంపై గాని దృష్టి సారించాలని గ్రామస్థులు మొరపెట్టుకున్నా ప్రమయోజనం లేకుండా పోయింది. దీంతో గత సాధారణ ఎన్నికల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ రాయలచెరువు ప్రాంత ప్రజలు వినూత్న తీర్పునిచ్చారు. మార్పును కోరుకుంటూ వైకాపాకు మంచి మెజారిటీ అందించారు. ఎన్నో దశాబ్ధాలుగా కారాలు మిరియాలు నూరుకున్న ఆ రెండు వర్గాలు(జేసీ, తెదేపా) ఏకమైనా ఆశించిన ఫలితం అందకుండా పోయింది. ఇలాంటి సందర్భంలో రాయలచెరువు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రూ. 3.15 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**శ్మశానవాటికలో వసతుల కల్పన**

హిందూ శ్మశానవాటికకు రూ. 16 లక్షల ఎంపీ నిధులతో ప్రహరీగోడ, తోరణం నిర్మాణం వంటి వసతులు

మిగతా 2లో...

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



ప్రత్యేక అలంకరణలో సీతారామ లక్ష్మణులు, సీతారాముల కళ్యాణంలో ఎమ్మెల్యే దంపతులు

**శింగనమల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వెలసిన అతిపురాతన సీతారామ లక్ష్మణ దేవాలయంలో బుధవారం అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ దంపతులు సీతారాముల కళ్యాణం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లోనే శ్రీరామనవమికి సీతారామ కళ్యాణం జరిగితే మన రాష్ట్రంలో ఒంటిమిట్ట రామాలయం, శింగనమలలో ఒకే రోజు కళ్యాణం జరిపిస్తారు. పూర్వ కాలం నుంచి ఈరెండు దేవాలయాల్లో రాత్రి సమయంలో కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. గత నాలుగు సంవత్సరాలుగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు తమ చేతులు మీదుగా కళ్యాణం జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. ఆత్మ సీతా రామలక్ష్మణ, ఆంజినేయస్వామి విగ్రహాలను పాండవ వంశస్తులైన జనమేజయుడు కాలంలో ప్రతిష్ఠించారని పెద్దలు చెబుతున్నారని, ఇక్కడి శ్రీరాముడు ఆత్మారాముడిగా వెలిసారు. దీతో ఈ దేవాలయం ఆత్మారాముడు దేవాలయంగా రికార్డుల్లో ఉందని, సీతారాముల కళ్యాణం కోసం ఈ దేవాలయం ముందు 1910లో 44 రాతి స్తంభాలతో తలంబ్రాల మండపం నిర్మించడం జరిగింది. ఛైత్ర శుద్ధ నవమి నుంచి నవమి ఉత్సవాలు ప్రారంభమై తదియ వరకు ఉత్సవాలు జరుగుతాయి. దేవాలయంలో రోజు సీతారాములకు అభిషేకాలు నిర్వహిస్తారు. చతుర్ధశి రోజు రాత్రి ఆగమ శాస్త్రం ప్రకారం సీతారాముల కళ్యాణం నిర్వహించారు. పౌర్ణమి రోజురాత్రి

మిగతా 2లో...

04ATP05_04ATP05.qxd 05-04-2023 PM 11:59 Page 1



# నారా లోకేష్ వారసుడు కాదు నాయకుడు..!

## - నారా లోకేష్ శ్రమ, తపన ఆంధ్రరాష్ట్ర రేపటి భవిశత్తు కోసమే - సీయం జగన్‌ను యువగళం యాత్ర పరదాల చాటుకు పంపేసింది - వైసీపీ నాలుగున్నరేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి - కూడేరు యువగళం బహిరంగ సభలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్



నారా లోకేష్‌తో కలిసి నడుస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ వారసుడు కాదని నిజమైన నాయకుడని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మనవుడిగా, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనయుడిగానే ఉండిపోక ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజల ఇబ్బందులను ప్రత్యక్ష ంగా చూసి సమస్యలను తెలుసుకొని వాటని పరిష్కరించడానికి 'యువగళం' పాదయాత్రను చేపట్టారని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. మండుటెండలో ఒక గంట నడవడానికే మనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని లోకేష్ మాత్రం గంటలు, రోజుల తరబడి నడుస్తున్నారని ఆయన వారసుడు ఎలా అవుతా రని ఆయన నాయకుడని అన్నారు. యువ గళం పాదయాత్ర బుధవారం తొలిరోజు ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలంలో కొనసాగగా సాయంత్రం 5 గంటల సమయంలో కూడేరు మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర మనకోసమే కాదు మన బిడ్డలు, మన రాష్ట్ర భవిశత్తు, మన కళలనను సాకారం చేయడం కోసమే ఆయన తపన పడుతున్నారని పేర్కొన్నారు. టీడీపీ అంటే కుంటుంబమని నమ్మే వ్యక్తి నారా లోకేష్‌అని అందుకే ఆయన కుప్ప నియోజకవర్గం నుండి పాద యాత్రను ప్రారంభించడానికి ముందు పార్టీ సీనియర్ నేతలకు పాదాభి వందనం చేశారని ఆయన సంస్కారం ఎంతో గొప్పదని ప్రతిఒక్కరూ నిండు మనసుతో ఆశీర్వదిం చాలని కోరారు. ప్రభుత్వ పతనం ఉరవకొండ నుంచే మొదలైందని అందుకు యువగళంలో వేల సంఖ్యలో పాల్గొన్న జనమే నిద ర్శనమన్నారు. యువగళం యాత్ర మొదల వ్వగానే వైసీపీ ప్రభుత్వంలో వణుకు మొదలైందని వందలు, వేలమంది పోలీసులను మోహరించి ఎన్నో అడ్డంకులు సృష్టించారని చివరికి మైకుల బండ్లు, బల్లలు సైతం లాగేసుకున్నారన్నారు. ఈ దుర్మార్గపు పాలనను తుద ముట్టించడానికే యువగళం నిప్పురవ్వను రాజేసిందని ఆ నిప్పు రవ్వలు వైసీపీ ప్రభుత్వాన్ని దహించే రోజులు ముందు న్నాయన్నారు. వైసీపీ అధికారం లోకివచ్చి జగన్ సీయం అయిన తరువాత నాలుగు న్నరేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యానికి, నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. హంద్రీ నీవాను చంద్రబాబునాయుడు వెడల్పు చేయించగా ఆ పనులు జగన్ నిలిపివేశారని, 33, 34 ప్యాకేజీల్లో పనులు ఆపివేశారని, నియోజకవర్గంలో 50వేల ఎకరాలకు సాగు నీటిని అందించి సస్యశామలం చేయడానికి తాను తీసుకొచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను పక్కన పెట్టేశారని వాపోయారు. యువగళం పాదయాత్ర టీడీపీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతుండగా జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యే లకు మాత్రం దడపుట్టిస్తోందని ఎద్దేవా చేశారు. తనను గడిచిన 25 సంవత్సరాలుగా అభిమానించి, ఆదరించి వెన్నుతట్టి నడిపిస్తున్న నియోజకవర్గ ప్రజలకు పాదాభివం దనం చేస్తున్నానని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# మహిళా సంక్షేమమే జగనన్న లక్ష్యం

## - గోరంట్లలో వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత సంబరాలు - ఆసరా చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెక్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ



జ్యోతివెలిగిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

అక్కచెల్లెమ్మల అభివృద్ధే ల క్ష్యంగా పాదయాత్రలో జగనన్న ఇచ్చిన మాట తప్పకుండా వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మూడవ విడత సాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమచేసిన సందర్భంగా మూడవ విడత సాయాన్ని పొందిన అక్కచెల్లెమ్మలతో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తొలుత జ్యోతిని వెలిగించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మండలంలోని 12,256 మంది లబ్దిదారులకు 9 కోట్ల 42 లక్షల 8 వేల 13 రూపాయల మెగా చెక్కును పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, ఎంపీపీ మంగమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో జగనన్న ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి అక్కచెల్లెమ్మల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ ఆసరాతో భాగంగా మూడవ విడత పంపిణీ చేశారని మహిళలు ఇచ్చిన భారీ మెజార్టీతో 2024 ఎన్నికల్లో జగనన్నను గెలిపించుకున్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడలేని విధంగా వాలంటీర్, సచివాలయం వ్యవస్థలను తీసుకొచ్చి ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికే అందించే విధంగా చేసిన ఘనత మన ప్రభుత్వానిదేనన్నారు. అంతేకాకుండా గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేలు ప్రతి గ్రామం లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ది చేకూరిందన్న విషయాన్ని తెలియచేసి వారిని ఉత్తేజ పరుస్తున్నారని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేసిందా అని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మహిళల అభ్యున్నతే ధ్యేయంగా భావించిన జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగమ్మ, ఎంపిపి ప్రమీల మూర్తి, సర్పంచు సరోజానాగే నాయక్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఒ రఘునాథగుప్తా, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి నాగభూషణరెడ్డి, మాజీ ఏపి ఎస్ఐఐ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, ఏపిఎం నారాయణ, పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూరుమహమ్మద్, మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వెలుగు సంఘాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకం - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



నివాళులర్పిస్తున్న కలెక్టర్ తదితరులు

అనంతపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త బ్యూరో

కడుపేద కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకున్న బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కొనియాడారు. బాబూ జగ్జీవన్‌రామ్ 116 జయంతి సందర్భంగా స్థానిక సప్తగిరి సర్కిల్ వద్దనున్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బీహార్‌లో జన్మించిన బాబు జగ్జీవన్‌రామ్ ఆర్థిక, సామాజిక ఇబ్బందులను అధిగమించి ఉన్నత స్థానాలకు చేరుకోగలిగారన్నా రు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం దగ్గర నుంచి స్వాతంత్ర్య భార తావని నిర్మాణంలో మూడు దశాబ్దాల పాటు తన సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జడి ్ప చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్‌పర్సన్ మహాలక్ష్మి, శ్రీనివాస్, ఉర్దూ అకాడెమీ చైర్ పర్సన్ నదీమ్ అహ్మద్, సిడబ్ల్యూసీ చైర్మన్ పర్సన్ మేడా రామలక్ష్మి, డిప్యూటీ మే యర్ వాసంతి సాహితీ, సాంఘీక సంక్షేమ శాఖ డిడి విశ్వ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ జనసేన లక్ష్యం

## ప్రతిపక్షాలు ఏకం కావాలి - జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు



మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

ధర్మవరం టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

వైకాపా నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి విముక్తి కలిగించాలన్నదే జనసేన పార్టీ లక్ష్యమని, ఇందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాల్సి న ఆవస్యకత ఎంతైనా ఉందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూధనరెడ్డి అన్నారు. బుధవారం తన నివాసంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఈ అంశంపై కేంద్రపెద్దలతో సంప్రదింపులు జరిపేందుకు తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్ళినట్లు తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాతో పాటు మరికొందరి కేంద్ర మంత్రులను కలసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపాలనపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ పార్టీ అధ్యక్షుడు ఇచ్చిన మాట ప్రకారం వైసిపి వ్యతిరేక ఓటును చీలకపోవడంతోనే పట్టభద్రుల ఎంఎల్‌ఏసి ఎన్ని కల్లో వైసిపియేతర సభ్యులు విజయం సాధించినట్లు తెలిపారు. విద్యా వంతులు పవన్ కళ్యాణ్ మాటకు మద్దతు ఇవ్వడంతోనే ఇది సాధ్యం అయ్యిం దన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల తిరుగు బాటు ప్రారంభం అయ్యిందన్నారు. అధికారపార్టీ నాయకులు ప్రకృతిని దోచుకుం టున్న తీరుపట్ల ప్రజలు మండిపడుతున్నారని వాపోయారు. కొండలను తవ్వుతూ, చెరువులను పూడ్చివేస్తు కబ్జా చేస్తున్నారని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ప్రజల ఆగ్రహ జ్వాలలకు దిక్కుతోచని స్థితిలో ఉన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ పార్టీ ఎంఎల్‌ఎల పట్ల బుజ్జగింపు ధోరణి కనపరుస్తున్నారని విమర్శించారు. ఎక్కడ చేజారి పోతారేమోనన్న భయంతో ఎప్పు డూలేని గౌరవం ఎంఎల్ఏకు ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్య మంత్రి దిగజారుడు తనంవల్ల అధికార పార్టీ ఎంఎల్ఎలకు తగిన గుర్తింపు లేదని తెలి పారు. ధర్మవరంలో ఎంఎల్ఏ కేతి రెడ్డి వెంకట రామిరెడ్డి కొండలను గుట్టలను, చెరువును కబ్జా చేసి సొమ్ము చేసుకు ంటు న్న విషయం ప్రజలకు తెలుసన్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న జనం ఎన్నికల్లో తగిన బుద్ధిచెబుతారని తెలిపారు. ఎంఎల్ఏ చేస్తున్న గుడ్‌మార్నింగ్ కార్యక్రమం వట్టి బూటకమని ఎత్తిచూపారు. అవినీతి అక్రమాలను ఎత్తిచూ పితే ప్రతి పక్షాలపై విరుచుకుపడు తున్నారని ఎంఎల్ఏపై మండిపడ్డారు. తాను అవినీ తికి,అక్రమాలకు, కబ్జాలకు పాల్పడలేదని ఎంఎల్ఏ కేతిరెడ్డి కాణిపాకంలో ప్రమాణం చేస్తే తాను ఎంఎల్ఏకు మద్దతు ఇస్తానని చిలకం మధు తెలిపారు. ఈ ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతిపక్షాలపై ఉందన్నారు. వైసిపి విముక్తాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని ఆయన ప్రతిపక్షాలను కోరారు.

# యువగళం పాదయాత్ర.. వైసీపీ పాలనకు అంతిమ యాత్ర..

( మొదటి పేజీ తరువాయి )



నారా లోకేష్‌కు నాగలి బహుకరిస్తున్న దృశ్యం

కొనసాగుతోందన్న లోకేష్ దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్సులు ఇచ్చాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను పొగడ్తలతో ముంచెత్తిన లోకేష్ ఆయన మూడు తరాలకు వారధని మా తాత ఎన్టీఆర్ వద్ద రాజకీయ పాఠాలు, మా నాన్న చంద్రబాబులతో విజన్ తెలుసుకున్నారని ఇప్పుడు తన వెనకుండా నడిపిస్తున్నారని అన్నారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కుమారుడు వై.ప్రణయ్‌రెడ్డి భూ దందాలు, కబ్జాలు చేస్తున్నాడని కూడేరులో ఒక మహిళకు చెందిన భూమిని ఫేక్ ఆధార్ కార్డు సృష్టించి కొట్టేశాడని ఆమె కేసు పెడితే ఇతని అక్రమాలు బయటపడి జైలుకు కూడా వెళ్లి వచ్చాడన్నారు. ఉరవకొండ ప్రాంతానికి ఎంతో విశిష్టత ఉందని పెన్నహోబిళంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి, బూదగవిలో శ్రీ సూర్యనారా యణస్వామి ఉన్న పుణ్యభూమని అద్భుతాలు సృష్టించే చేనేత కళాకారులు ఇక్కడే ఉన్నారని ఈ ప్రాంత విశిష్టతను ప్రస్తావించారు. చివరిగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చేయిఎత్తి చూపుతూ ఆయన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఆలూరు దంపతులు



కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన భక్తాదులు

( మొదటి పేజీ తరువాయి ) గ్రామంలో సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను ఊరేగించనున్నారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమై 10 గంటలకు సీతారాముల కళ్యాణం ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఈ కళ్యాణ వేడుకను తిలకించడానికి నియోజకవర్గంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆత్మ సీతారాములను వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# వైసీపీ ప్రభుత్వం ఉన్నంత కాలం ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదు

## - నగరానికి ధీటుగా రూరల్ పంచాయితీల అభివృద్ధి - మార్పులు మీరే గమనించి వైసీపీకి అండగా నిలవండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం సిటీ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్ప ష్టం చేశారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అనంతపునరం రూరల్ పం చాయితీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహి ంచారు. అదే విధంగా తపోవనం సర్కిల్‌లోని వివిఆర్‌ఫంక్షన్ హాల్‌లో వైఎస్ ఆర్ ఆసరా వారోత్స వాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల పాలనలోనే అనంతపురం అర్బన్‌కు ధీటుగా నాలుగు పంచాయితీలను అభివృద్ధి చేశామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణంతోపాటు మౌలిక వసతులు కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కొన్ని ప్రాం తాల్లో ఉన్న తాగునీటి సమస్యను కూడా శాశ్విత పరిష్కారం చూపెడుతామని భరోసా కల్పించారు. గతంలో ఏ అభివృద్ధి కార్యక్రమం కావాలన్నా టీడీపీ నేతలు జన్మభూమి కమిటీల ద్వారా ప్రజల నుంచి వసూల్లకు పాల్పడే వారన్నారు. ముఖ్యమంత్రి సచివాలయ, వార్డు వాలెంటీర్లను తీసుకొచ్చి అవి నీతి రహితంగా ప్రజల ముంగిటకే అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అదే విధంగా డ్వాక్రా సంఘాలను చంద్రబాబు నాయుడు నిర్వీర్యం చేస్తే నేడు ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆసరా ద్వారా డ్వాక్రా సంఘాలను ఆర్థిక భరోసా నింపుతున్నారన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలకు అం దుతున్న సంక్షేమ పథకాలను ప్రతి పక్షాలు అడ్డు కునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, మార్పును మీరే గమనించి వైఎస్ఆర్‌సిపి కి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి వర లక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్ర, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివా స్‌రెడ్డి, యువజన విభాగం, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీదేవి, సర్పంచు ఉదయ్, వైస్ సర్పంచు సుమిత్ర, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణ వేణి, ఎంపిటిసి ఆశాజ్యోతి, ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, డీఆర్‌డీఏ పీడీ నర సింహారెడ్డి, వైసీపీ నేతలు జయరామ్ నాయుడు, మహా నందరెడ్డి, నగేష్, నాగార్జునరెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు ఆర్థిక భరోసా - జగనన్నే మా భవిష్యత్తు

## - పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



మాట్లడుతున్న ఎమ్మెల్యే పద్మావతి



మహిళ సంఘాలకు చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఆడపడుచులకు అన్నగా,ఇంటికి పెద్దకొడుకులా సీఎం జగన్మోహన్‌రెడ్డి వైయస్సార్ ఆసరా కింద ఆర్థికంగా భరోసా ఇస్తున్నారని ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని సబ్‌స్టేషన్ ఎదురుగ ఉన్న ఆవరణంలో మూడో విడుత వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారితో పాటు రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరితరాజగోపాల్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి చామలూరు రాజగోపాల్,జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, సింగిల్ విండో అధ్యక్షులు గువ్వల చిన్నవెంకటరెడ్డి, అశోక్,పాల్గొన్నారు.ఈ సంద ర్భంగ వారు మాట్లడుతు బుక్కరా యసముద్రం మండలానికి 1402 సంఘాలకు 14455 మంది సభ్యలకు రూ,9.42 కోట్లు చెక్కును పంపిణీచే యడం జరిగిందన్నారు.మొదట మహిళలు కృతజ్ఞతలు చెబుతూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరం బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళలు అర్పించారు. సామాజిక సంస్కర్తగా ఆయన కృషి మరువలేనిదన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ఆ కుటుంబాలు బాగుంటాయని సంక్షేమ పథకాలు లబ్దిని వారి ఖాతాలో జమచేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మేనిఫె స్టోలో ప్రతి హామిని తూచా తప్పకుండా నెరవేర్చిన ఏకైక ముఖ్య మంత్రి వైయస జగన్‌మోహన్‌రెడ్డి అని కొని యాడారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల ఇన్ చార్జి ఆలూరి రమణరెడ్డి,ఎంపిపి సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి,తహశీల్దార్ మోహన్ కుమార్,ఎంపిడిఓ తేజో త్స్న, హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు, జెసి ఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి, నరేష్,వైస్ ఎంపిపిలు 2 సాకే విజయ లక్ష్మి, రామ్‌గోపాల్, వైస్ సర్పంచు వరలక్ష్మి, ఎంపిటీసీలు కాలవ వెంక టలక్ష్మి, రంగా(రాయల్)సాకే లక్ష్మినారాయణ, జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, మనేరి కొండమ్మ, పెద్దకొండయ్య, నందినేని మల్లి, డీలర్లు పురుషోత్తం, భాస్కర్, సూర్యనారాయణరెడ్డి,సత్తి, ముత్యాలుశీనా, పూల నారాయణ స్వామి, చికెన్‌నారాయణస్వామి,బుల్లేనారాయణస్వామి, బుల్లే సుజాత, బుల్లేరాజ, చంద్రమోహన్, కాలవ సాయి,ప్రసాద్, రాజరెడ్డి, తోపాటు సర్పచులు, ఎంపిటీసీలు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



హాజరైన మహిళా సంఘ సభ్యులు

కదిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఏ మేరకు మాట ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి నేడు 3వ విడత వైఎస్ఆర్ ఆసరా నిధులను విడుదల చేశారన్నారు. కదిరి రూరల్ మండలంలోని 5,865 అక్కా చెల్లెమ్మలకు రూ. 5.29 కోట్ల రూపాయలను అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో జమా చేయ డం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ చేపట్టనటు వంటి కార్యక్రమా లను బిపిటి ద్వారా వేల కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతా ల్లో జమా చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు సంక్షేమం చేపట్టి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పతం లో జగనన్న నడిపిస్తున్నారన్నారు. ఎటువంటి వివక్ష లేకుండా లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్దిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. అనంతరం మహిళలకు చెక్కును పంపిణీ చేశారు. సమావేశం కంటే ముందు ముఖ్యమంత్రి జగన్ చిత్రప టానికి మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపి పి, జడ్పిటిసి, వైస్ ఎంపిపి, కో ఆప్షన్ సభ్యులు, చైర్మన్‌లు, డైరెక్టర్లు, స్వయం సహాయక సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం, సామాజిక వివక్షతపై ఏకకాలంలో పోరాడిన యోధుడు బాబా జగ్జీవన్‌రామ్ - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివా ళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్,ఎస్‌పి, ఎమ్మెల్యే తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 05, ప్రభాతవార్త ప్రతినిధి:

ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరో వైపు సామాజిక వివక్షపై పోరాడిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ కొనియాడారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు డా.బాబుజగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణారెడ్డి, డి.ఆర్.ఓ కొండయ్య, తదితరులు డా.బాబుజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీకేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ పోరాటం దళితుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేశారన్నారు. దాదాపు 30 సంవత్సరాలు బాబా జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా సుమారు 46 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారని ఆయనకి దక్కని హోదాలు లేవని, హరిత విప్లవానికి ఎంతో కృషి చేశారని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలోనే గ్రామాల్లో స్మశాన వాటికలు, దళిత వర్గాల సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగాకృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, వెనుకబడిన నిమ్నవర్గాలకు అనేక పథకాలు అమలు చేయడంలో డా.బాబు జగ్జీవన్‌రామ్ ఎంతగానో కృషి చేసి ఆదర్శప్రాయంగా నిలిచారని, స్వాతంత్రం కోసం అణగారిన వర్గాలకు హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ సామాజిక విప్లవ యో ధుడు బాబు జీగ్జీవన్ రామ్ అన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, పేద విద్యార్థుల అభ్యు న్నతికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని, నాడునేడు క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులు అద్భుతమన్నారు. త్వలరో జిల్లాలో బాబూజగ్జీవ్ రామ్, అంబద్కేర్ విగ్రహాలు, కమ్యునిటీ హాల్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని, మహోన్నత విలువలతో కూడిన ఆయన చూపిన బాట ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. అంతకుమునుపు జిల్లా అధికారులు, పలు దళిత సంఘాల నేతలు, బాబూ జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, వైస్‌ఛైర్మన్ తిప్పన్న, పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, బేకరీ గంగాధర్, రాష్ట్ర ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు పైపల్లి నరసింహులు, నాయకులు సాయి, ఎస్‌టిడి నరసింహులు, రామాంజినేయులు, రాయుడు, కేశప్ప పాల్గొన్నారు.

# ఆచరణే మంత్రం...అభివృద్ధే లక్ష్యం..!



రూ. 7 లక్షలతో నిర్మించిన విద్యుత్తు కార్యాలయం

( మొదటి పేజీ తరువాయి ) కల్పించారు. రూ. 7 లక్షల దాతల సహకారంతో అంత్యక్రియల వసతి గదిని నిర్మించారు. దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన శ్మశాన వాటికను అభివృద్ధి చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఃరూ. 94 లక్షలతో మురుగునీటి వ్యవస్థ :** రాయలచెరువులోని నిమ్మకాయల మండి వీధి, నాయీ బ్రాహ్మణ వీధి, నగరూరు రోడ్డు, శివాలయం వీధి, శివాలయం వెనుక వీధి, పాత గ్రామీణ బ్యాంకు వీధి తదితర ప్రాంతాల్లో డ్రైనేజీతో కూడిన సీసీ రోడ్డును రూ. 94 లక్షలతో నిర్మించారు. కొందరు దుర్బుద్ధితో అడ్డంకులు సృష్టించడంతో సగానికి పైగా డ్రైనేజీ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. మరో రూ. 1 కోటి డ్రైనేజీ పనులకు ఆటంకం ఏర్పడింది. పూర్థి స్థాయిలో డ్రైనేజీ పనులు పూర్తయితే గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారే అవకాశం ఉందని, ఆటంకాలను అధిగమించి మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అంటున్నారు.

**ఃఅద్దె భవనం నుంచి విముక్తి..!** నాలుగు దశాబ్దాలకు పైగా అద్దె భవనంలోనే నెట్టుకొస్తున్న విద్యుత్తు కార్యాలయానికి శాశ్వత భవనం ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చొరవ చూపారు. పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందిన రాయల చెరువులో విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు బిల్లులు చెల్లించడానికి, విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి భవనం లేక అవస్థలు ఎదురయ్యేవి. స్థలా లున్నా సంకల్పం లేని పాలకుల తీరుతో శాశ్వత భవనం లేకపోయింది. గ్రామం నడిబొడ్డున ఉన్న పంచాయతీ స్థలాన్ని గుర్తించి, రూ. 7 లక్షలతో విద్యుత్తు కార్యాలయాన్ని నిర్మించిన పెద్దారెడ్డి అందరి మన్ననలు అందు కున్నారు.

**ఃఆరేళ్ల నిరీక్షణకు తెర..! :** రాయలచెరువు పరిసర 20 గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించే రాయలచెరువు పీహెచ్‌సీకి శాశ్వత భవనం కోసం ఆరేళ్లుగా ప్రజలకు, అధికారులకు నిరీక్షణ తప్పలేదు. స్థానిక దాత సీవీ రమణారెడ్డి సహకారంతో ఉచిత స్థలాన్ని సేకరించి పీహెచ్‌సీకి సొంత భవన నిర్మాణానికి పెద్దారెడ్డి శ్రీకారం చుట్టారు. రూ. 1.95 కోట్లతో పీహెచ్‌సీ భవన నిర్మాణం చేపట్టి స్థానికులకు ఉచిత వైద్యం చేరువ చేస్తున్నారు.



# మెగా కపుల్ బేబీషవర్ సెలబ్రేషన్స్

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల .. ఈసమాజం బాగుండాలంటూ మాతృత్వం కోసం పిలుపునిచ్చే వ్యక్తుల్లో ఎపుడూ ముందుంటారనే సంగతి తెలిసిందే.. ఈ వారాంతంలో ఆమె తన భర్త గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తో కలిసి దుబాయ్‌లో బేబీ షవర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి దగ్గరి స్నేహితులు, కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు.. ఈ వేడుకలోరామ్‌చరణ్, ఉపాసన జంట చూడ ముచ్చటగా ఉంది.. ఉపాసనకు ఎల్లప్పుడూ మద్దతు అందించే ఆమె సోదరి అనుష్పాల కామినేనేని , సింధూరిరెడ్డి ఈ పార్టీని అద్భుతంగా నిర్వహించారు. ఇవి వారికి మరపురాని క్షణాలుగా చెప్పవచ్చు.. ఉపాసన అమ్మమ్మ ఈ వేడుకలో హుందాగా కన్పించి అందరి హృదయాలను దోచుకున్నారు. ఉపాసన, రామ్‌చరణ్‌తో కలిసి జరుపుకున్న ఈ వేడుకలకు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇదిలా ఉండాగా, అపోలో హాస్పిటల్స్ సిఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్‌గా, యువర్ లైఫ్ వ్యవస్థాపకురాలిగా, దాతృత్వాని కొనసాగిస్తూనే సమాజంలో బాగుకోసం అచంచలమైన నిబద్ధతను చూపించారు. సమాజంలో సానుకూల ప్రభావాన్ని సృష్టించటానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. రామ్‌చరణ్, ఉపాసన కామినేనికొణిదెల జంట చాలా మందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తున్నారు. త్వరలోనే తల్లిదండ్రులుగా మారబోతున్న వీరి కొత్త ప్రయాణం చాలా గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు.

# 'మ్యూజిక్ స్కూల్' నుంచి లిరికల్ సాంగ్

ఓ అపార్ట్‌మెంట్‌లో కొందరు చిన్న పిల్లలు కలిసి ఫుట్‌బాల్ ఆడుకుంటారు. అంతలో వారి దగ్గరికి వారి ఫ్రెండ్ వస్తుంది. ఈ మమ్మీలంతా ఎపుడూ చదువు చదువనే అంటుంటారు. పాట గీటా టైమ్ వేస్ట్ అంటారు.. అంటూ ఇప్పటి తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తున్నారనే విషయాన్ని పాట రూపంలో చక్కగా పాడింది ..అసలు ఆ అమ్మాయి ఎవరు? ఎపుడూ చదువుకోకుండా అప్పుడప్పుడు ఆటపాటలను నేర్చుకోవాలని ఎందుకు చెబుతుందనే విషయం తెలియాలంటే మే 12న తెలుగు,



హిందీ, తమిళ భాషల్లో రిలీజ్ అవుతున్న మ్యూజిక్ స్కూల్ సినిమాచూడాల్సిందే అంటున్నారు దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల.. ఈసినిమాను హిందీలో పివిఆర్ ,తెలుగులో ఎస్వీసి బ్యానర్‌పై దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు.. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై షర్మన్ జోషి, శ్రియాశరన్, షాన్, సుహాసిని మూవీలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో రూపొందింది.. మ్యాస్ట్రో ఇళయ రాజా సంగీతం అందిస్తున్నారు.. పక్కా ప్రమోషనల్ ప్లానింగ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్న ఈ మూవీనుంచి బుధవారం చదువే..చదువంతా.. అనే లిరికల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది.. పాటలో ఇప్పటి విద్యావ్యవస్థ ఎలా ఉంది.. దాని వల్ల పిల్లలపై ఒత్తిడి ఎలా పెరిగిపోతుందనే విషయాలను చక్కగా చెప్పే ప్రయత్నం చేశారు.. ఇందులో మొత్తం 11 పాటలున్నాయి..




# 'ఉస్తాద్ భగత్‌సింగ్': షూటింగ్ స్టార్ట్



గబ్బర్‌సింగ్ వంటి బిగెస్ట్‌బ్లాక్ బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, దర్శకుడు హరీష్‌శంకర్ జోడీ ఇపుడు ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం రెండోసారి చేతులు కలిపారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తు న్నారు. ఈసినిమాలో పవన్‌కల్యాణ్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం గత డిసెంబర్‌లో పలువురు సినీప్రముఖుల పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే.. బుధవారం నుంచి ఈసినిమా చిత్రీకరణ మొదలైంది..ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి రూపొందించిన అద్భుతమైన పోలీసు స్టేషన్ సెట్‌లో మొదటి షెడ్యూల్ జరగనుం ది.. కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్న ఈ షెడ్యూల్‌లో పవన్‌కల్యాణ్‌తోపాటు ఇతర ముఖ్యతారాగణం పాల్గొననుంది.. ఈచిత్రం కోసం అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీ తం అందిస్తున్నారు.. అశుతోష్ రాణా, నవాబ్‌షా, కేజీఎఫ్ అవినాష్ , గౌతమి, నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ నటిస్తు న్నారు.



# పౌరాణిక ప్రణయగాథ 'శాకుంతలం'

అనిర్వచనీయమైన ప్రేమ, భావోద్వేగాల కలబోతగా రూపొందిన అజరామరమైన పౌరాణిక ప్రణయగాథగా రూపొందుతోంది 'శాకుంతలం'మూవీ.. లేడీ కన్నులు, నెమలి నడక, సివంగి నడుము.. మనసుల పరిచయం కంటే మనుషుల పరిచయం గొప్పదా ఏం.. వంటి అద్భుతమైన సంభాషణలు, అంతకుమించి కళ్ల ఆనందంతో విప్పారే సన్నివేశాలు ఇవన్నీ కలబోసిన చిత్రమని ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. ప్రతి సన్నివేశాన్ని కుంచెతో బొమ్మ గీసినట్టు అద్భుతంగా తెరకెక్కించారు గుణశేఖర్.. మహాభారతంలోని అద్భుతమైన ప్రేమకథగా మనం చెప్పుకునే దుష్యంత, శకుంతల ప్రేమగాథను మహాకవి కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం కావ్యంగా రాశారు. దీన్ని ఆధారంగా చేసుకుని సిల్వర్ స్క్రీన్‌పై గుణశేకర్ రూపొందించిన విజువల్ వండర్ శాకుంతలం... పాన్‌ఇండియా మూవీగా ఈచిత్రం ఏప్రిల్ 14న విడుదల కానుంది.. తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీఎత్తున రిలీజ్ అవుతుంది.. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అందరూ ఈసినిమాకోసం వెయిట్ చేస్తున్నారు.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. శకుంతలగా సమంత అందం, అమాయకత్వం,, కలగలిపిన నటన, దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ లుక్, వారి మధ్య ప్రేమ సన్నివేశాలు, భావోద్వేగ ప్రయాణం ఎంత హృద్యంగా ఉంటుందనేది ఈట్రైలర్‌లో మరోసారి చక్కగా చూపించారు.. అలాగే యాక్షన్ సన్నివేశాలు కూడ వావ్ అన్పించేలా ఉన్నాయి. దుర్వాస మహర్షి మహామునిగా మోహన్‌బాబు , చిన్ననాటి భరతుడి పాత్రలో అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ ఇలా ప్రతి అంశం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది..శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణటీం వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గా ఆడియెన్సకు అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి సిద్ధమైంది..



# అసలు పుష్ప ఎక్కడ, ఆసక్తికరంగా...

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా, దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన చిత్రం పుష్ప. పుష్ప సినిమా రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. పుష్పరాజ్ అనే క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేసి ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు సుకుమార్. పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ నటించిన తీరు, డైలాగ్ డెలివరీ, వాయిస్ మాడ్యులేషన్, యాటిట్యూడ్ ఇవన్నీ తెలుగు ప్రేక్షకులతోపాటు ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఇచ్చాయి. ఇప్పటి వరకు తెలుగు, మలయాళ, ప్రేక్షకులకు మాత్రమే సుపరిచితమైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులందరికీ చేరువయ్యారు. ఈచిత్రం ఇంపాక్ట్ ఎలా ఉందంటే,, క్రికెటర్స్, రాజకీయ నేతలు సినిమాల్లోని డైలాగులు తమదైన శైలిలో చెబుతూ సోషల్‌మీడియాలో హల్‌చల్ చేశారు.. పుష్ప2 చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం గ్లింప్స్‌ను రిసెంట్‌గా యూనిట్ విడుదల చేసింది.. ఈ గ్లింప్స్‌లో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తిరుపతి జైలు నుంచి బుల్లెట్ గాయాలతో తప్పించుకున్న పుష్ప ..అని న్యూస్ విన్పిస్తుంది.. ఆ తర్వాత అసలు పుష్ప ఎక్కడ.. అని ఒక వాయిస్ ఓవర్ విన్పిస్తుంది.. 20 సెకర్ల నిడివిగల ఈ వీడియోను ఆసక్తికరంగా కట్ చేశారు.. ఈ గ్లింప్స్ పూర్తి వీడియోను ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బర్త్‌డే కానుకగా ఏప్రిల్ 7న సాయంత్రం 4.05 గంటలకు రిలీజ్ చేయనున్నారు..

# అశోక్ గల్లా యాక్షన్ ప్యాక్డ్ అవతార్

'హీరో' మూవీతో సినీ అరంగేట్రం చేసి అందరినీ అలరించిన సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు , సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు యంగ్ హీరో అశోక్ గల్లా.. ప్రస్తుతం తన రెండవ ప్రాజెక్టు అశోక్ గల్లా2 చేస్తున్నారు. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు.. లలితాంబిక ప్రొడక్షన్ నెం1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. కె.సాగర్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. అశోక్ గల్లా పుట్టినరోజు



సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలిపారు. అశోక్‌ని యాక్షన్ ప్యాక్ట్ అవతార్‌లో ప్రజెంట్ చేసే గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ వీడియోలో రగ్గడ్‌గా , చివర్లో తన మీసాలతో మెలితిప్పినట్టు అశోక్ గల్లా కన్పించారు. దర్శకుడు అర్జున్ జంధ్యాల మాస్ డైరెక్టర్ బోయపాటికి శిష్యుడు.. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో బోయపాటి మార్క్ గమనించవచ్చు... టాప్ టెక్నీషియన్లు ఈసినిమాకు పనిచేస్తున్నారు.. ఇటీవల వచ్చిన ధమాకా చిత్రానికి బ్లాక్‌బస్టర్ సంగీతం అందించిన భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.

# ఏప్రిల్ 7న 'మీటర్లు' బ్లాస్ట్ అవుతాయి: కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్... నూతన దర్శకుడు రమేష్ కదూరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైనర్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈసంరద్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో కిరణ్‌అబ్బవరం మాట్లాడుతూ, ఈచిత్రం హై ఓల్టేజ్‌తో స్టార్ట్ అయ్యిందన్నారు. ఎక్కడా రాజీపడకుండా చెర్రీగారు నిర్మించారని అన్నారు. నవీన్‌గారికి, రవిగారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అతుల్య రవి చాలా బాగా పెర్ఫార్మ్ చేసిందన్నారు.. రమేష్ కూడ నన్ను చాలా డిఫరెంట్‌గా చూపించారన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు ఏది కావాలో అవన్నీ ఇందులో ఉంటాయన్నారు. సినిమా అవుట్ అండ్ అవుట్ మీటర్‌లో ఉంటుందన్నారు. సినిమా హై ఓల్టేజ్ ఎనర్జిటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. ఏప్రిల్ 7న మీటర్లు బ్లాస్ట్ అవుతాయన్నారు. ప్రముఖ



దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, ప్రతి దర్శకుడికి మంచి బ్యానర్ నుంచి రావాలన ఇకల ఉంటుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్, నవీన్గఆరు, రవిగారు, చెర్రీగారు వెనుక ఉండటం రమేష్ అదృష్టం అన్నారు. కార్యక్రమంలో బుచ్చిబాబు సానా,నవీన్ యెర్నేని, నిర్మాత చెర్రీ, అతుల్య రవి, దర్శకుడు రమేష్‌కదూరి, సప్తగిరి, గోపీనాథ్‌రెడ్డి మాట్లాడారు.

# 'ధూమ్ ధామ్ దుమారం'

జిఎల్‌బి సినిమా బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'ధూమ్ ధామ్ దుమారం'.. ఈచిత్ర కథ ఒక మారుమూల గ్రామం నుంచి హైదరా బాద్ నగరానికి వచ్చిన ఒక యువకుడు తన వృత్తిపరంగా నాయీ బ్రాహ్మణుడు.. కటింగ్‌షాపు మెయింటెన్ చేస్తూ నగరంలో జరుగుతున్న ఒక మాఫియా వాళ్లతో అనుకోని సంఘటన వల్ల ఇరుక్కుంటాడు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజు.బి. యాదవ్ మాట్లాడుతూ, శ్రీ మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో కొమురవెల్లిలో ఈనెలలో టెంపుల్, ఇతర పరిసర ప్రాంతాల్లో ఫైట్, సీన్స్ ఫ్యామిలీ సెంటిమెంట్ సీన్స్ చిత్రీకరణ జరుపు తామని అన్నారు. మల్లిక్‌బాబు హీరోగా, ఇషాను హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో రాజు.బి. యాదవ్, లక్ష్మీరావు



హైమావతి, ఎం.సుబ్బ రాజు, కెఎస్ దేవి, నరసింహ, నవల్ కిశోర్ అగర్వాల్, మహేష్ గుడుగుంట్ల తదితరులు నటిస్తున్నారు.